# భారతదేశంలో అతి పెద్ద కుటీర పరిశ్రమ ఏది?

**ఏపీపీఎస్సీ గ్రూప్-2 ప్రత్యేకం**

## స్క్రీనింగ్ టెస్ట్ - ఇండియన్ ఎకానమీ

**1. కింది వాటిలో సరికాని జత ఏది?**
a) వ్యవసాయం – హరిత విప్లవం
b) TRYSEM – స్వయం ఉద్యోగిత
c) MGNREGA – వేతన ఉద్యోగిత
d) IRDP – పట్టణ మౌలిక సేవలు
1) a, c మాత్రమే 2) a, b మాత్రమే
3) c, d మాత్రమే 4) d మాత్రమే

**2. నిశ్చిత వాక్యం (A):** కాకతీయుల కాలం నాటి ప్రజల ముఖ్య వృత్తి వ్యవసాయం.
**కారణం (R):** కాకతీయులు బీడు భూములను సేద్య భూములుగా మార్చి వ్యవసాయ విస్తీర్ణాన్ని పెంపొందించారు.
1) (A), (R)లు రెండూ సరైనవి, (R) అనేది (A)కు సరైన వివరణ
2) (A), (R)లు రెండూ సరైనవి
3) (A) సరికాదు, (R) సరైంది
4) (A) సరైంది, (R) సరికాదు

**3. ఢిల్లీ సుల్తానుల కాలంలో కింది వారిలో ఎవరిని ధనిక వర్గంగా పేర్కొనవచ్చు?**
i) పాలక వర్గం ii) సైనిక వర్గం
iii) వ్యాపారులు
iv) వ్యవసాయదారులు
1) i, ii 2) ii, iii
3) i, iii 4) i, ii, iii, iv

**4. నిశ్చిత వాక్యం (A):** ఢిల్లీ సుల్తానుల ఆర్థిక వ్యవస్థలో గ్రామాలు స్వయం పోషకాలుగా విలసిల్లగా, నగరాలు విదేశీ వాణిజ్యానికి పేరు పొందాయి.
**కారణం (R):** వాణిజ్యంలో.. వ్యవసాయ ఉత్పత్తులు, పారిశ్రామిక ఉత్పత్తులు రెండూ ప్రధాన పాత్ర వహించాయి.
1) (A) సరికానిది, (R) సరైంది
2) (A) సరైంది, (R) సరికానిది
3) (A), (R) రెండూ సరైనవి
4) (A), (R) రెండూ సరైనవి, (R) అనేది (A)కు సరైన వివరణ

**5. నిశ్చిత వాక్యం (A):** విజయనగర రాజుల పాలనా కాలంలో 300 ఓడరేవులు ఉన్నట్లు అబ్దుల్ రజాక్ పేర్కొన్నాడు.
**కారణం (R):** కాలికట్ ఆ కాలం నాటి ప్రధాన ఓడరేవు పట్టణం.
1) (A), (R) రెండూ సరైనవి, (R) అనేది (A)కు సరైన వివరణ
2) (A), (R) రెండూ సరైనవి
3) (A) సరైంది, (R) సరికాదు
4) (A) సరికాదు, (R) సరైంది

**6. భారతదేశ ప్రణాళికలకు సంబంధించి కింది వాటిలో సరైనవి ఏవి?**
a) జనతా ప్రభుత్వం 1977లో మహాత్మా గాంధీ ప్రతిపాదించిన 'చిన్న తరహా కుటీర పరిశ్రమల అభివృద్ధి' వ్యూహాన్ని అమలు చేసింది.
b) చిన్న తరహా పరిశ్రమల అభివృద్ధికి జిల్లా పారిశ్రామిక కేంద్రాలను స్థాపించారు.
c) 1980లో ప్రభుత్వం మారడం వల్ల తిరిగి 'భారీ పరిశ్రమల వ్యూహం' అమల్లోకి వచ్చింది.
d) 1990లో 'సరళీకరణ, ప్రైవేటీకరణ, ప్రపంచీకరణ (LPG)' వ్యూహాన్ని ప్రవేశపెట్టారు.
1) a, b, c, d 2) b, c, d
3) c, d, a 4) a, b, c

**7. భారతదేశ ప్రణాళికల ముఖ్య ఉద్దేశానికి సంబంధించి కింది వాటిలో సరికానిది ఏది?**
a) ఉద్యోగావకాశాలను పెంపొందించడం
b) పారిశ్రామికీకరణ సాధించడం
c) ఆదాయం, ఆస్తుల్లో అసమానతలు తగ్గించడం
d) ఆర్థికశక్తిని కేంద్రీకరించడం
1) a, b 2) b, c
3) c మాత్రమే 4) d మాత్రమే

**8. జతపరచండి.**
**జాబితా–I**
a) ఇక్తా
b) ఖలీస
c) ఇనాం
d) మదాద్–ఇ–మాష్
**జాబితా–II**
i) సుల్తాన్ ఖర్చుల నిమిత్తం రాచ భూముల నుంచి వచ్చే ఆదాయం
ii) మత గురువులు, సంస్థలకు ఇచ్చిన భూములు
iii) జీతాల నిమిత్తం అధికారులకు ఇచ్చిన భూములు
iv) కళాకారులకు కేటాయించిన భూములు
1) a - iii, b - i, c - iv, d - ii
2) a - iv, b - iii, c - i, d - ii
3) a - ii, b - i, c - iii, d - iv
4) a - i, b - ii, c - iii, d - iv

**9. కింద పేర్కొన్న వారిలో ఎవరి అభిప్రాయం ప్రకారం ప్రతి పన్నూ చెడ్డది కాదు?**
1) ఆడమ్ స్మిత్ 2) డేవిడ్ రిచర్డ్
3) డాల్టన్ 4) జె.బి. సే

**10. జతపరచండి.**
**జాబితా–I**
a) ఆర్.కె. హజారీ
b) సి. రంగరాజన్
c) ఓంకార స్వామి
d) అర్జున్ సేన గుప్తా
**జాబితా–II**
i) పరిశ్రమలకు లైసెన్స్
ii) షేర్ల ఉపసంహరణ
iii) ఖాయిలా పరిశ్రమలు
iv) ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ
1) a - i, b - ii, c - iii, d - iv
2) a - iii, b - ii, c - i, d - iv
3) a - ii, b - iii, c - iv, d - i
4) a - iv, b - iii, c - ii, d - i

**11. జతపరచండి.**
**జాబితా–I**
a) స్వేచ్ఛా వాణిజ్య ప్రాంతం
b) కస్టమ్స్ యూనియన్
c) ఉమ్మడి మార్కెట్
d) ఆర్థిక యూనియన్
**జాబితా–II**
i) వాణిజ్యం, ఉత్పత్తి కారకాల గమనంపై ఆంక్షలు లేకపోవడం
ii) స్వేచ్ఛా వాణిజ్యంతోపాటు కస్టమ్స్ సుంకాలు ఉండకపోవడం
iii) కస్టమ్స్ సుంకాలు ఉండవు, ఇతర సభ్యులపై ఏకీకృత డ్యూటీలు ఉంటాయి
iv) ఏకీకరణ ప్రక్రియలో అత్యున్నతం
1) a - ii, b - i, c - iii, d - iv
2) a - iii, b - ii, c - iv, d - i
3) a - ii, b - iii, c - i, d - iv
4) a - i, b - iii, c - iv, d - ii

**12. నవకల్పనలు, అంకుర (స్టార్టప్) పరిశ్రమలను ప్రోత్సహించడానికి భారత ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకం ఏది?**
1) సెల్ఫ్ ఎంప్లాయ్‌మెంట్ ఫర్ యూత్ యుటిలైజేషన్
2) సెల్ఫ్ ఎంప్లాయ్‌మెంట్ అండ్ టెక్నికల్ యుటిలైజేషన్
3) సెల్ఫ్ ఎంప్లాయ్‌మెంట్ అస్యూరెన్స్ స్కీం
4) సెల్ఫ్ ఎంప్లాయ్‌మెంట్ అండ్ టాలెంట్ యుటిలైజేషన్

**13. భారతదేశంలో ఆర్థిక కేంద్రీకరణను కింది వాటిలో ఏ చట్టం ద్వారా ప్రవేశపెట్టారు?**
1) 1833 చార్టర్ చట్టం
2) 1853 చార్టర్ చట్టం
3) 1913 చట్టం
4) 1935 భారత ప్రభుత్వ చట్టం

**14. భారతదేశంలో ఆర్థిక వికేంద్రీకరణను ఏ సంవత్సరంలో ప్రవేశపెట్టారు?**
1) 1870 2) 1886
3) 1910 4) 1950

**15. జతపరచండి.**

| **జాబితా–I** | **జాబితా–II** |
|---|---|
| a) నగర స్థాయి | i) రాష్ట్రకూట ప్రముఖులు |
| b) విషయ స్థాయి | ii) మహాజనులు |
| c) గ్రామాలు | iii) తెరిడాలు |

1) a - ii, b - i, c - iii
2) a - i, b - ii, c - iii
3) a - iii, b - ii, c - i
4) a - iii, b - i, c - ii

**16. నిశ్చిత వాక్యం (A):** మిశ్రమ ఆర్థిక వ్యవస్థకు అనుకూలంగా 1948 ఏప్రిల్ 6న 'పారిశ్రామిక తీర్మానం–1948' ప్రకటించారు
**కారణం (R):** ప్రభుత్వ, ప్రైవేట్ రంగాల పరిధిని స్పష్టం చేస్తూ పరిశ్రమలను నాలుగు రకాలుగా విభజించారు.
1) (A), (R) రెండూ సరైనవి
2) (A), (R) రెండూ సరైనవి, (R) అనేది (A)కు సరైన వివరణ
3) (A) సరైంది, (R) సరికానిది
4) (A) సరికానిది, (R) సరైంది

**17. 'పారిశ్రామిక విధాన తీర్మానం–1970'కు సంబంధించి కింది వాటిలో సరైనవి ఏవి?**
a) దత్ కమిటీ సిఫారసుల మేరకు ఈ తీర్మానానికి రూపకల్పన చేశారు.
b) మౌలిక రంగంలో వ్యవసాయ ఉత్పాదకాలు, ఇనుము, ఉక్కు, బొగ్గు, న్యూస్ ప్రింట్ అంశాలను చేర్చారు.
c) విదేశీ పెట్టుబడులు 10 శాతానికి మించకూడదని పేర్కొన్నారు.
1) b, c మాత్రమే 2) c, a మాత్రమే
3) a, b మాత్రమే 4) a, b, c

**18. కింద పేర్కొన్న ఆర్థికవేత్తల్లో.. 'అభివృద్ధి చెందుతున్న దేశాల పారిశ్రామికీకరణ వినాశనానికి అంతర్జాతీయ వాణిజ్యం కారణమవుతుంది' అని ఎవరు పేర్కొన్నారు?**
a) హాబర్లర్ b) రికార్డ్
c) మిర్డాల్ d) ప్రబిష్
1) a, b 2) b, d 3) a, c 4) c, d

**19. 1953లో వినియోగ, ఉత్పాదక వస్తువుల నిష్పత్తి ఎంత?**
1) 62 : 38 2) 60 : 40
3) 65 : 35 4) 68 : 32

**20. నిశ్చిత వాక్యం (A):** మన దేశంలో 1950–51లో కాల్వల ద్వారా సాగునీటి సౌకర్యం ఉన్న మొత్తం భూమి 39.71 శాతం కాగా, 2005–06 నాటికి ఇది 25.8 శాతానికి క్షీణించింది.
**కారణం (R):** ఒక దేశంలో కాల్వల ప్రాధాన్యం తగ్గడం మంచి పరిణామం.
1) (A) సరైంది, (R) సరికాదు
2) (A), (R)లు రెండూ సరైనవి
3) (A), (R)లు రెండూ సరికానివి
4) (A) సరికాదు, (R) సరైంది

**21. 'ఆర్థిక కార్యకలాపాల్లో ప్రభుత్వ జోక్యం అనివార్యం' అని ఎవరు భావించారు?**
1) మహలనోబిస్ 2) జె.ఎం. కీన్స్
3) కౌటిల్యుడు 4) లక్డావాలా

**22. ప్రతిపాదన (A):** ఇటీవల భారతదేశ విదేశీ మారక నిల్వల్లో గణనీయమైన పెరుగుదల ఏర్పడింది.
**హేతువు (R):** ప్రపంచీకరణ ప్రక్రియ విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులకు ప్రోత్సాహకాలను కల్పించింది.
1) (A), (R) రెండూ సరైనవి, కానీ (A)కు (R) సరైన వివరణ కాదు
2) (A) సరైంది, (R) సరికాదు
3) (A) సరికానిది, (R) సరైంది
4) (A), (R) రెండూ సరైనవి, (A)కు (R) సరైన వివరణ

**23. భారత్‌లో ఇటీవల ప్రభుత్వ వ్యయం అధికంగా పెరగడానికి కింది వాటిలో కారణాలేవి?**
a) పట్టణీకరణ b) వడ్డీ చెల్లింపులు
c) రాయితీలు d) రక్షణ వ్యయం
1) a, b 2) b, d
3) a, b, c 4) a, b, c, d

**24. నిశ్చిత వాక్యం (A):** భారతదేశంలో టెలీ సాంద్రత 2007లో 18.2 శాతం ఉండగా, సరళీకరణ ప్రక్రియ వల్ల 2011 డిసెంబర్ నాటికి ఇది 76.8 శాతానికి పెరిగింది
**కారణం (R):** వివిధ వర్గాల మధ్య టెలీ సాంద్రతలో వ్యత్యాసాలున్నాయి. గ్రామీణ – పట్టణ ప్రాంతాల మధ్య కూడా టెలీ సాంద్రత వ్యత్యాసాలు ఉన్నాయి.
1) (A), (R) రెండూ సరైనవి, (A)కు (R) సరైన వివరణ
2) (A), (R) రెండూ సరైనవి, కానీ (A)కు (R) సరైన వివరణ కాదు
3) (A) సరైంది, (R) సరికాదు
4) (A) సరికాదు, (R) సరైంది

**25. 'కింది స్థాయి వరకు ప్రభావం (Trickle down effect)' ప్రధానంగా దేని గురించి తెలుపుతుంది?**
a) ఆర్థిక వృద్ధి వల్ల కలిగే కొన్ని ప్రయోజనాలు చివరికి పేదలందరికీ అందడం.
b) ఆర్థిక వృద్ధిని ప్రభుత్వం నియంత్రించడం.
c) ఆర్థిక వృద్ధి ప్రయోజనాలు గ్రామీణ పేదలకు చేరడానికి డెలివరీ విధానం అవసరం.
d) ఆర్థిక వృద్ధి ప్రయోజనాలు సమాజం మొత్తానికి అందించడం.
1) a, b 2) a, c
3) a మాత్రమే 4) d మాత్రమే

**26. భారత ప్రభుత్వ పారిశ్రామిక విధానం ప్రకారం.. ప్రభుత్వ రంగానికి రెండు రంగాలను మాత్రమే రిజర్వ్ చేశారు. అవి ఏవి?**
1) విమానయానం, బొగ్గు
2) బొగ్గు, విమానయానం
3) ఉక్కు, పెట్రోలియం
4) అణుశక్తి, రైల్వే రవాణా

**27. పథకాలు–ప్రారంభించిన ప్రణాళికలకు సంబంధించి కింది వాటిని జతపరచండి.**

| **జాబితా–I** | **జాబితా–II** |
|---|---|
| a) IADP | i) ఆరో ప్రణాళిక |
| b) MNP | ii) మూడో ప్రణాళిక |
| c) IRDP | iii) 9వ ప్రణాళిక |
| d) PMGSY | iv) అయిదో ప్రణాళిక |

1) a - i, b - ii, c - iii, d - iv
2) a - iii, b - ii, c - iv, d - i
3) a - iv, b - iii, c - ii, d - i
4) a - ii, b - iv, c - i, d - iii

**28. వ్యవసాయ ఉత్పత్తుల కనీస మద్దతు ధర విధాన రూపకల్పనలో ప్రధాన ఉద్దేశం?**
1) రైతుకు సమంజసమైన ఆదాయం కల్పించే హామీ ఇవ్వడం
2) రైతులను ఆహార పంటలు పండించడానికి ప్రోత్సహించడం
3) ఆహార ధరల పెరుగుదలను నియంత్రించడం
4) 1, 2

**29. దాదాభాయ్ నౌరోజీ ప్రతిపాదించిన 'డ్రెయిన్ థియరీ'ని కింది వాటిలో ఏ ప్రకటన సరిగ్గా నిర్వచించింది?**
1) బ్రిటన్ ప్రయోజనాల కోసం భారతీయ వనరులు వినియోగిస్తున్నారు
2) జాతీయ సంపదలో కొంత భాగం లేదా ఆ సంవత్సరంలోని పూర్తి ఉత్పత్తులను బ్రిటన్‌కు ఎగుమతి చేస్తున్నప్పటికీ.. తిరిగి వాటి ద్వారా భారత్ ఎలాంటి ప్రయోజనాలు పొందడం లేదు
3) సామ్రాజ్యవాద ప్రభుత్వ రక్షణలో బ్రిటిష్ పారిశ్రామికవేత్తలకు భారతదేశంలో పెట్టుబడులు పెట్టడానికి అవకాశం కలుగుతుంది
4) భారతదేశాన్ని బీద దేశంగా మారుస్తూ బ్రిటన్ వస్తూత్పత్తులను దిగుమతి చేస్తున్నారు

**30. భారత్‌లో అతి పెద్ద కుటీర పరిశ్రమ ఏది?**
1) పట్టు పరిశ్రమ 2) చేనేత పరిశ్రమ
3) పాన్ మసాలా పరిశ్రమ
4) అగరువత్తుల పరిశ్రమ

**31. ఏ రకమైన ఆర్థిక వ్యవస్థలో ఉత్పత్తి సాధనాల యాజమాన్యం, నిర్వహణ అజమాయిషీ ప్రభుత్వ ఆధీనంలో ఉంటాయి?**
1) సామ్యవాద 2) మిశ్రమ
3) పెట్టుబడిదారీ 4) పైవన్నీ

**32. సుస్థిర అభివృద్ధి ఉద్దేశం?**
1) సహజ మూలధనం హరించకుండా ప్రస్తుత అవసరాలను తీర్చడం
2) ఆర్థికాభివృద్ధిపై మాత్రమే దృష్టి కేంద్రీకరించడం
3) వర్తమానాన్ని పణంగా పెట్టి భవిష్యత్ అవసరాలను తీర్చడం
4) భవిష్యత్ అవసరాలపై దృష్టి సారించకుండా వర్తమాన అవసరాలను తీర్చడం

### సమాధానాలు

| | | | | |
|---|---|---|---|---|
| 1) 4 | 2) 1 | 3) 1 | 4) 3 | 5) 2 |
| 6) 1 | 7) 4 | 8) 1 | 9) 3 | 10) 1 |
| 11) 3 | 12) 4 | 13) 1 | 14) 1 | 15) 4 |
| 16) 1 | 17) 4 | 18) 4 | 19) 1 | 20) 1 |
| 21) 2 | 22) 4 | 23) 4 | 24) 2 | 25) 4 |
| 26) 4 | 27) 4 | 28) 4 | 29) 2 | 30) 2 |
| 31) 1 | 32) 1 | | | |